GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 304 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 08.05.2025 | పేజీలు : 3

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం

### -సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో ప్రకటన



**టీ మీడియా,మే 7,-న్యూఢిల్లీ :** భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌పై సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ”పాక్ ఆక్రమిత కాశ్మీర్, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలు, వారి మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసే లక్ష్యంతో భారత సాయుధ దళాలు ఆపరేషన్ సింధూర్‌ను నిర్వహించాయి. భారత సైన్యం ప్రకారం.. ఈ దాడులు కేంద్రీకృతంగా, నిర్దేశిత లక్ష్యాలపై, తీవ్రతరం కాకుండా తొమ్మిది ప్రాంతాలలో విజయవంతంగా నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఉగ్రవాదులు, వాటి నిర్వాహకులపై కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. ఈ చర్యలతో పాటు పహల్గాంలోని అమాయక ప్రజల ఊచకోత నిందితులను అప్పగించేలా, పాక్ భూభాగం నుండి ఎటువంటి ఉగ్రవాద సంస్థలు చర్యలు చేపట్టకుండా అడ్డుకునేలా ఆ దేశంపై ఒత్తిడి కొనసాగించాలి. భారత ప్రభుత్వం ప్రజల మధ్య ఐక్యత, దేశ సమగ్రతను కాపాడేలా చూడాలి” అని పేర్కొంది.

# ఆపరేషన్ సిందూర్ విజయవంతం

## 25 నిమిషాల్లో ఉగ్రమూకల ఖేల్ ఖతం



జైషే చీఫ్ మసూద్ అజార్

## మసూద్ అజార్‌కు కుటుంబ సభ్యులు హతం

**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో :** పహల్గాం ఉగ్రదాడిపై ప్రతీకారంతో రగిలిపోయిన భారత్?- 25 నిమిషాల్లో 24 క్షిపణులతో దాడులు చేసి ఉగ్రవాద మూకల ఆటకట్టించింది. చెప్పినట్టే చేసి టెర్రరిస్టులకే టెర్రర్ అంటే ఏంటో చూపించింది. బుధవారం తెల్లవారుజామున 1:05 గంటల నుంచి 1:30 గంటల వరకు 25 నిమిషాల పాటు ఆపరేషన్ జరగ్గా, 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడానికి 24 క్షిపణులను భారత్ ప్రయోగించింది. భారత సైన్యం, నౌకాదళం, వాయుసేన సంయుక్తంగా, పరస్పర సమన్వయంతో నిర్వహించాయి.

**నిఘా డ్రోన్‌ల పర్యవేక్షణలో దాడి**

ఉగ్ర స్థావరాలపై ఎటాక్ కోసం భూమి నుంచి, గాలి నుంచి ప్రయోగించే క్షిపణులతో పాటు లేజర్ నిర్దేశిత క్షిపణులు, ఉపగ్రహ గైడెడ్ గ్లైడ్ బాంబులను భారత్ ఉపయోగించింది. నిఘా డ్రోన్‌ల రియల్ టైమ్ పర్యవేక్షణలో అతి తక్కువ ప్రాణనష్టంతో ఉగ్రవాద స్థావరాలను కచ్చితత్వంతో భారత్ ధ్వంసం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'లో పదుల సంఖ్యలో పాక్ ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అయితే ఈ మరణాల వివరాలను తగ్గించి చూపేందుకు పాకిస్తాన్ యత్నిస్తున్నట్లు సమాచారం.

**దాడికి ముందు పెద్ద కసరత్తు**

ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి ముందు భారత త్రివిధ దళాలు పెద్ద కసరత్తే చేశాయి. తొలుత పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీఓకే)లోని ప్రధాన ఉగ్రవాద స్థావరాల లొకేషన్లను అత్యంత కచ్చితత్వంతో గుర్తించాయి. ఇందుకోసం భారత నిఘా వర్గాలు అందించిన సమాచారాన్ని వాడుకున్నాయి. పాక్, పీఓకేలోని ముజఫరాబాద్, కోట్లి, బహవల్‌పూర్, రావల్ కోట్, చాక్స్వరి, భీంబేర్, నీలం వ్యాలీ, జీలం, చాక్వల్‌లలో ఉన్న నిర్దిష్ట ఉగ్రవాద స్థావరాలను టార్గెట్‌లుగా భారత్ ఎంచుకుంది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు లష్కరే తైబా, జైషే మహ్మద్ గతంలో భారత్‌లో ఎన్నో ఉగ్రదాడులకు పాల్పడ్డాయి. ఈ రెండు ఉగ్ర సంస్థలకు నిలయాలుగా, స్థావరాలుగా మారిన 9 నిర్దిష్ట ప్రాంతాలనే తమ లక్ష్యంగా భారత త్రివిధ దళాలు ఎంచుకున్నాయి. వీటిలో నాలుగు ఉగ్ర స్థావరాలు పాకిస్తాన్‌లో ఉండగా, మిగతా ఐదు ఉగ్ర స్థావరాలు పీఓకేలో ఉన్నాయి.



సియాల్‌కోట్‌లోని సర్జల్ క్యాంప్





ఆపరేషన్ సిందూర్

**బహవల్‌పూర్, ముజఫరాబాద్, భీంబేర్‌లో**

బహవల్‌పూర్ అనేది జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు అడ్డాగా మారింది. ఉగ్రవాదులను జమ్మూకశ్మీరులోకి చొరబాటుకు పంపేందుకు ముజఫరాబాద్, భీంబేర్‌లను పాక్ ఉగ్రవాద సంస్థలు ఎంట్రీ పాయింట్లుగా వాడుకుంటున్నాయి. దీనిపై భారత భద్రతా సంస్థలకు పక్కా సమాచారం అందింది. అందుకే వాటిని ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా టార్గెట్ చేశారు. మొత్తం మీద 9 ఉగ్రవాద స్థావరాల్లోని డ్రోన్లతో భారత్‌పై నిఘా పెట్టే కమాండ్ కంట్రోల్ సెంటర్లు, ట్రైనింగ్ క్యాంపులు, ఆయుధ డిపోలు, ఇతరత్రా మౌలిక సదుపాయాలను భారత సేనలు విజయవంతంగా ధ్వంసం చేశాయి. ఇవన్నీ రాత్రికి రాత్రి పాక్ ఆక్రమిత కశ్మీరులో ఏర్పాటు కాలేదు. గత 30 ఏళ్లుగా పాకిస్తాన్ ప్రభుత్వం, సైన్యం నుంచి అందుతున్న ఆర్థికసాయంతోనే ఉగ్రవాదులు ఈ మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేసుకున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు.

**మసూద్ అజార్‌కు కుటుంబ సభ్యులు హతం**

భారత్ చేపట్టిన దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబసభ్యులు హతమయ్యారు. 10 మంది కుటుంబసభ్యులు, మరో నలుగురు అనుచరులు మరణించినట్లు మసూద్ అజార్ వెల్లడించాడు. భారత్ దాడుల్లో మసూద్ అజార్ అక్క, బావ, మేనల్లుడు, అతని భార్యతో పాటు మరో ఐదుగురు మరణించినట్లు చెప్పాడు. జైషే మహ్మద్ ప్రధాన కార్యాలయం బహవల్?పుర్?లోని జామియా మస్జిద్? సుబాన్? అల్లాహ్? ప్రాంతంలో జరిగిన దాడిలో మరణించినట్లు తెలిపాడు.

**జైషే ప్రధాన కేంద్రంపై దాడులు**

భారత్ చేపట్టిన దాడుల్లో జైషే ప్రధాన కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్ అల్లాహ్?పై భారత సైన్యం దాడి చేసింది. దీన్ని జైషే మహ్మద్‌కు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా గుర్తిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలకు ఇక్కడే ప్రణాళిక రచించారు. దీనినే మసూద్ తన ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జేషే నెంబర్-2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబ సభ్యులు కూడా ఇక్కడే ఉంటున్నట్లు తెలుస్తోంది. సుమారు 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ

**క్యాంపస్‌లోనే ఉన్నట్లు సమాచారం.**

ఆపరేషన్ సిందూర్‌లో అంతర్జాతీయ సరిహద్దుకు 100 కిలోమీటర్ల లోపు ఉన్న 9 ఉగ్ర స్థావరాలను భారత్ లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ వంటి ఉగ్రసంస్థలకు చెందిన ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసి వాటిని నేలమట్టం చేసింది. దేశంలో జరిగిన పలు ఉగ్రదాడులకు ఈ క్యాంపుల్లోనే ప్రణాళిక జరిగిందని కర్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. 2008 ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి డేవిడ్ హెడ్లీ, అజ్మల్ కసబ్ శిక్షణ పొందిన ఉగ్రస్థావరంపైనా దాడి చేశామని వెల్లడించారు. పాక్ పౌరులకు హాని కలగని రీతిలో కేవలం ఉగ్ర శిబిరాలపైనే దాడులు చేశామని తెలిపారు. పాక్ సైనిక శిబిరాలను లక్ష్యంగా చేసుకోలేదని స్పష్టం చేశారు.ఉగ్రవాద శిబిరాలపై దాడికి ముందు, తరువాత దృశ్యాలను సైన్యం పంచుకుంది. భింబర్‌లోని బర్నాలా క్యాంప్ ఆయుధాలు, ఐఇడిలు, అడవి మనుగడ శిక్షణకు కేంద్రంగా ఉంది, అయితే ఎల్ఓసి నుండి 13 కి.మీ దూరంలో ఉన్న కోట్లి క్యాంప్ 15 మంది ఉగ్రవాదులకు సామర్థ్యం కలిగిన ఎల్ఇటి ఫెడాయీన్‌లకు శిక్షణ ఇచ్చింది.

## శ్రీశైలం డ్యాం దిగువన గొయ్యి

### నాగార్జునసాగర్ కు ప్రమాదమేనా..?



**టీ మీడియా,మే 7, శ్రీశైలం:** శ్రీశైలం డ్యాం దిగువన ఏర్పడిన గొయ్యితో పెనుముప్పు సంభవించే అవకాశం ఉంది. 2009లో కృష్ణా నదికి వచ్చిన భారీ వరదలతో ఈ గొయ్యి(ప్లంజ్ పూల్) ఏర్పడగా ఏటా వచ్చే వరదతో ఇది మరింత పెద్దదిగా అవుతోంది. జాతీయ సంస్థలు చేసిన రిసెర్చ్?లలో ఈ గొయ్యి దాదాపు 143 అడుగుల లోతు ఉన్నట్లు గుర్తించారు. మళ్లీ వర్షాకాలం రానే వస్తోంది. భారీ స్థాయిలో వరదలు వస్తే డ్యాం పరిస్థితి ఏమిటన్న ప్రశ్నపై అధికార వర్గంలో చర్చ జరుగుతోంది.ఆనకట్ట రక్షణపై తెలంగాణ డ్యాం సేఫ్టీ కమిటీ ఆందోళన వ్యక్తం చేస్తూ నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇటీవల ప్రజంటేషన్ ఇచ్చింది. అంతేకాకుండా పలు లేఖలు రాసింది. రెండు రోజుల క్రితం కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ అయిన సందర్భంగానూ కమిటీ ఛైర్మన్, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్? ఇన్ చీఫ్ అనిల్‌కుమార్ మరోమారు మరమ్మతుల విషయాన్ని గుర్తు చేశారు. శాశ్వత మరమ్మతులు ఇప్పటికిప్పుడు సాధ్యం కాకపోయినా తాత్కాలిక పనులు చేపట్టాల్సిన అవసరాన్ని ఆయన సూచించారు.పునాది కన్నా లోతుగా గొయ్యి : కృష్ణా నదిలో 14 లక్షల క్యూసెక్కుల స్థాయిలో భారీగా వరద వచ్చినా నీటిని దిగువకు విడుదల చేసేలా శ్రీశైలం ఆనకట్టను డిజైన్ చేసి అప్పట్లో నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో కాంగ్రెస్ ప్రభుత్వం(2009) ఉన్న సమయంలో 25 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. ఆ సమయంలో డ్యాం గేట్ల దిగువన స్పిల్‌వేకు సమీపంలో భారీ గొయ్యి పడింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ఈ గొయ్యిపై బాతిమెట్రిక్ సర్వేను చేసింది. 400 మీటర్ల వెడల్పు, 143 అడుగుల లోతుగా ఈ గొయ్యి ఉన్నట్లు నివేదించింది.ఆనకట్ట పునాది కన్నా లోతులో ఈ గొయ్యి ఉన్నట్లు బాతిమెట్రిక్ సర్వేలో గుర్తించారు. శ్రీశైలం ఆనకట్ట దిగువన ఏర్పడిన ప్లంజ్‌పూల్ ముప్పును రాష్ట్ర డ్యాం సేఫ్టీ కమిటీ అంచనా వేసిన వెంటనే ఎన్డీఎస్ఏకు నివేదించింది. శ్రీశైలం జలాశయం తెలంగాణ, ఏపీ రాష్ట్రాలలో వ్యవసాయానికి జీవనాడి. వర్షాకాలంలో నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు ఉంటే అది 23 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో సమానం. ఎండాకాలంలో నీళ్లు అడుగంటిన సమయంలో దాదాపు 130 టీఎంసీలు అంటే 14 లక్షల క్యూసెక్కులకు సమానంగా ఉంటాయి.ఆనకట్టకు ఏదైనా అనుకోని ప్రమాదం ఏర్పడితే ఇంత భారీ ప్రవాహం డ్యాం నుంచి ఒకేసారి దిగువకు విడుదలవుతుంది. దిగువన ఉన్న నాగార్జునసాగర్ తర్వాత ఉన్న పులిచింతల, ప్రకాశం బ్యారేజీల పరిస్థితి తీవ్ర ప్రమాదంలో పడుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ సరఫరాలో కీలకమైన తెలంగాణ వైపు 900 మెగావాట్లు, ఏపీ వైపు 770 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాలు ఉన్నాయి. వీటన్నింటిపైనా ప్రభావం పడుతుందని నివేదికను సమర్పించింది.తాత్కాలిక మరమ్మతులకు అవకాశం : మూడేళ్ల క్రితం రిజర్వాయర్స్ మేనేజ్?మెంట్ కమిటీ(ఆర్ఎంసీ) మరమ్మతుల అవసరాన్ని, నిధుల కేటాయింపులపై కృష్ణా బోర్డుకు నివేదిక ఇచ్చింది. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థ కూడా పలు సిఫార్సులు చేసింది. తాత్కాలిక మరమ్మతులకు టెట్రాపాడ్స్‌ను (ముంబయి సముద్రతీరం కోతకు గురికాకుండా ఏర్పాటు చేసే నిర్మాణాలు) వినియోగించాలని తెలంగాణ డ్యాం సేఫ్టీ అథారిటీ సూచించింది. మరోవైపు ఏపీ జలవనరులశాఖ పుణెలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్‌కు రిసెర్చ్ బాధ్యతలు అప్పగించింది.

## రాష్ట్రపతి ముర్మును కలిసిన ప్రధాని మోదీ



**-అఖిల పక్ష సమావేశం**

**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో** :-పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన తర్వాత.. రాష్ట్రపతి ముర్ముతో భేటీకి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం మధ్యాహ్నం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. భారత సైన్యం ఎటువంటి పొరపాటు లేకుండా, సన్నద్ధత ప్రకారం చర్య చేపట్టిందని కూడా ప్రధాని అన్నారు.జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి భారత్.. పాకిస్తాన్ పై ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్ అనంతరం తాజా పరిస్థితులపై ప్రధాని మోదీ అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రధాని మోదీ కలిశారు. ఆపరేషన్ సింధూర్‌పై రాష్ట్రపతికి ప్రధాని మోదీ వివరించారు. అంతేకాకుండా.. ప్రస్తుత పరిస్థితులు.. మాక్ డ్రిల్ తదితర అంశాల గురించి చర్చించారు.పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన తర్వాత.. రాష్ట్రపతి ముర్ముతో భేటీకి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం మధ్యాహ్నం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. క్యాబినెట్ వర్గాల సమాచారం ప్రకారం, సమావేశంలో మోదీ తన క్యాబినెట్ సహచరులకు పాకిస్తాన్‌పై ప్రారంభించిన ఆపరేషన్ గురించి వివరించారు. భారత సైన్యం ఎటువంటి పొరపాటు లేకుండా, సన్నద్ధత ప్రకారం చర్య చేపట్టిందని కూడా ప్రధాని అన్నారు. ఇది గర్వకారణమైన క్షణం.. అంటూ ప్రధానమంత్రి సైన్యాన్ని ప్రశంసించారు. దీని తరువాత, కేంద్ర మంత్రివర్గంలోని మంత్రులందరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.. దేశం మొత్తం ఆయనతో ఉందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ గురించి రాజ్‌నాథ్ సింగ్ కేబినెట్ సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. మంత్రివర్గ సభ్యులందరూ టేబుల్ చప్పట్లు కొట్టి ఆయనను అభినందించారు.

**అఖిలపక్ష సమావేశం..**

ఆపరేషన్ సింధూర్ వివరాలు వెల్లడించేందుకు ప్రభుత్వం గురువారము ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కూడా ఈ భేటీలో పాల్గొననున్నారు.

## భారతీయుడిగా గర్వపడుతున్నా : కేసీఆర్



**టి మీడియా, మే7,హైదరాబాద్ :** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు.ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు

## యావత్ దేశం హర్షం వ్యక్తం చేసింది

### ఆపరేషన్ సింధూర్‌పై ఏపీ సీఎంచంద్రబాబు



**-టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో :**-పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పట్ల యావత్ దేశం హర్షం వ్యక్తం చేసింది. రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు పెద్ద ఎత్తున స్పందించారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ పై ఎక్స్ వేదికగా చేసిన పోస్ట్ కు చంద్రబాబు స్పందిస్తూ.. 'జైహింద్' అంటూ రిప్లై ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ సైతం 'జైహింద్ న్యాయం జరిగింది' అంటూ ట్విట్ చేశారు. భారత సైన్యం చర్యలను అభినందించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా న్యాయం జరిగిందని పేర్కొన్నారు. అటు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా స్పందించారు. జీరో టోలరెన్స్ ఫర్ టెర్రరిజం.. భారత్ మాతాకీ జై అంటూ కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ట్వీట్ చేశారు.

## సాయుధ బలగాలను చూసి గర్విస్తున్నా

### ఆపరేషన్ సిందూర్‌పై రాహుల్ , సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో** :-పహల్గామ్‌కు భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. దాడిలో సుమారు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. భారత సాయుధ దళాలు బహవల్‌పూర్‌లోని జైష్-ఎ-మొహమ్మద్ బలమైన స్థావరం, మురిడ్కేలోని లష్కరే-ఎ-తోయిబా స్థావరంతో సహా తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై క్షిపణి దాడులు నిర్వహించాయి. ఆపరేషన్ సిందూర్ పై అభినందనలు వ్యక్తమవుతున్నాయి.. మేరా భారత్ మహాన్, జైహింద్ అంటూ అందరూ ట్వీట్ లు చేస్తున్నారు.

**రాహుల్ గాంధీ ఏమన్నారంటే..**

కాగా.. ఆపరేషన్ సింధూర్‌పై లోకసభలోని ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. మన భారత సాయుధ బలగాలను చూసి గర్విస్తున్నా అన్నారు రాహుల్. జై హింద్ అంటూ రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు



## సైనిక దళాలకుమద్దతుగా నిలుద్దాం

### -మంత్రి శ్రీధర్ బాబు

**టీ మీడియా,మే 7,షాద్ నగర్ :** పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకార చర్యల్లో భారత సైనిక దళాలు చేస్తున్న యుద్ధ పోరాటానికి రాష్ట్ర దేశ ప్రజలంతా సైనిక దళాల వెంటే ఉన్నారని రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం షాద్నగర్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత శాంతి సామరస్యతల విషయంలో భారత సైనిక దళాలు ప్రాణ త్యాగాలకు ఓర్చి ముందుకు సాగుతున్నారని, ఇది దేశ ప్రజలకు ఎంతో గర్వకారణం అని, దేశంలో శాంతి సామరస్యాన్ని కాపాడుతూ.. దేశ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ భారత ప్రభుత్వం వెంటనే ఉంటారని అన్నారు. పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైనిక దళాల పరాక్రమానికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. దేశ సమగ్రత కాపాడడం కోసం జరుగుతున్న ఈ యుద్ధంలో తమ పార్టీ పూర్తిగా సంఘీభావం తెలుపుతున్నట్లు చెప్పారు . దేశంలో రాజకీయాల పరంగా సిద్ధాంతాల పరంగా వేరైనా దేశ సమగ్రతను శాంతి సామరస్యాన్ని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, తమ నేత రాహుల్ గాంధీ భారత ప్రభుత్వానికి మద్దతు పలికారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నంలో అందరం అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. దేశమే ముఖ్యం.. దేశ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చశారు. దేశ సైనిక పోరాటాలు మనందరికీ గర్వకారణమని, సైనిక దళాలకు మనమంతా మద్దతుగా నిలుద్దామని అన్నారు.



## ఆపరేషన్ సింధూర్ పై పార్టీ నేతల స్పందన

**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో :**సాయుధ దళాలు తీసుకున్న చర్య ఎంతో గర్వంగా ఉంది. వారి దృఢ సంకల్పాన్ని, ధైర్యాన్ని అభినందిస్తున్నాము"
-కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
మన సాయుధ దళాలను చూసి గర్విస్తున్నా. భారత సైన్యానికి మా మద్దతు ఎప్పటికీ ఉంటుంది. జై హింద్"
- ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ
పాక్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నాం" - కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్
నా దేశం తీసుకున్న నిర్ణయంపై గర్వంగా ఉంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో తమిళనాడు భారత సైన్యం వెంట నిలుస్తుంది. ఈ విషయంలో రాష్ట్రం దృఢ సంకల్పంతో ఉంది. జైహింద్" - తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్
-ఉగ్రవాదం మళ్లీ పుట్టకుండా భారత సైన్యం దానిని పూర్తిగా నిర్మూలించాలి. ప్రపంచంలో ఉన్న అన్నిరకాల ఉగ్రవాదాన్ని రూపుమాపాలి"- శివసేన నేత ఆదిత్య ఠాక్రే
-ఉగ్రవాదం.. వేర్పాటువాదం ఎప్పటికీ మనుగడలో ఉండకూడదు. నేడు మన భారత సైన్యం తీసుకున్న చర్యలు చూసి గర్విస్తున్నాము" -ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్
-"ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం తీసుకున్న చర్యలను స్వాగతిస్తున్నాం. ఈ విషయంలో ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. పహల్గాంలో ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు న్యాయం జరిగింది"- మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే
-"భారత సైన్యం చర్యల పట్ల గర్వంగా ఉన్నాం. ఉగ్రవాదంపై పోరాటంలో దేశం మొత్తం సాయుధ దళాలకు అండగా నిలుస్తుంది"- ఆప్ అధినేత కేజ్రీవాల్
-విజయవంతంగా ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు భారత సైన్యానికి అభినందనలు. ఈ పోరాటంలో దేశం మొత్తం భారత సైన్యానికి మద్దతుగా ఉంది"%-
- మాజీ సీఎం ఆతిశీ



## దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్.

### -యుద్ధ సన్నద్ధతపై అవగాహన..

**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో :**దేశవ్యాప్తంగా మాక్‌డ్రిల్స్ జరిగాయి. ఆపరేషన్ అభ్యాస్ పేరుతో దేశంలో మొత్తం 244 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. 54 ఏళ్ల తర్వాత భారత్ తొలిసారి యుద్ధ సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ చేపట్టింది. హైదరాబాద్‌లో 4 చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్ , మౌలాలి లో మాక్ డ్రిల్స్ కొనసాగాయి. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు అధికారులు.. పోలీసులు, ఫైర్, ఎస్డీఆర్ఎఫ్, వైద్య, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.ఇక విశాఖలో రెండు చోట్ల సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ జరిగింది. నేవీ, కోస్ట్ గార్డ్, ఆర్మీ అధికారులు ఇందులో పాల్గొన్నారు.ఎయిర్ రెయిడ్ సైరన్ వినిపించగానే బహిరంగ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లడం.. ఇళ్లలో ఎలక్ట్రికల్ పరికరాలు, లైట్లు, స్టవ్‌లు ఆపేసి, చెవులు గట్టిగా మూసుకుని సురక్షిత స్థానాల్లో తల దాచుకోవడంలాంటి వాటిపై అవగాహన కల్పించారు అధికారులు.

## ఉచిత శిక్షణ తరగతులు

**టీ మీడియా,మే 7,గోదావరిఖని :**ఆర్ట్స్,క్రాఫ్ట్స్,డ్రాయింగ్, పెయింటింగ్ ఉచిత శిక్షణ తరగతులు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,4 సంవత్సరాల నుండి,15 సంవత్సరాల లోపు పిల్లలకు ఆర్ట్స్,క్రాఫ్ట్స్,డ్రాయింగ్ పెయింటింగ్,వేసవి ఉచిత శిక్షణ తరగతులను గోదావరిఖని లో నిర్వహిస్తున్నట్లు.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్.సురభి శ్రీధర్ బుధవారం తెలిపారు.ఈ శిక్షణ పై ఆసక్తి ఉన్న పిల్లలు ఈనెల 12 తేదీ లోపు,ఆధార్ కార్డు జిరాక్స్,రెండు పాస్ ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాలకు... 8977748838 నెంబర్ ను సంప్రదించగలరని తెలిపారు.




# ఉద్యోగులందరికీ కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ

## - సీఎం చంద్రబాబు ఆదేశం



**టీ మీడియా,మే 7,అమరావతి :** రాష్ట్రంలో ప్రతీ ఉద్యోగికి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. శిక్షణతోనే ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్యం పెరుగుతుందని సూచించారు. 2047 స్వర్ణాంధ్ర ప్రణాళికలను అమలు చేసేలా కార్యాచరణ చేపట్టాల్సి ఉందని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం సీఎం చైర్మన్?గా పీ4 ఫౌండేషన్?ను ఏర్పాటు చేయాల్సిందిగా సీఎం సూచించారు. పాపులేషన్ మేనేజ్?మెంట్‌పై త్వరలో ప్రత్యేక పాలసీ రూపొందించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్లానింగ్, స్వర్ణాంధ్ర విజన్, జీఎస్డీపీపై సీఎం సమీక్ష నిర్వహించారు.కెపాసిటీ బిల్డింగ్ కోసం శిక్షణ: గ్రామస్థాయి ఉద్యోగి నుంచి సచివాలయంలోని కార్యదర్శి వరకూ ప్రతి ఒక్కరికీ కెపాసిటీ బిల్డింగ్ కోసం శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో శిక్షణతో సామర్థ్యం పెంచడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని స్పష్టం చేశారు. వివిధ శాఖల ఉద్యోగులు, అధికారుల నుంచి కార్యదర్శి వరకూ కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు కెపాసిటీ బిల్డింగ్ జరగాలి అన్నారు. ప్రతి ఉద్యోగి శిక్షణ పొందడం ద్వారా నైపుణ్యాలను పొందే అవకాశం ఉందని ఇది పాలనలో ఫలితాలు సాధించేందుకు ఉపకరిస్తుందని అలాగే సేవల్లో నాణ్యతనూ పెంచుతుందని సీఎం స్పష్టం చేశారు.

**ప్రణాళికలు సిద్ధం**

స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యం చేరుకోవడం కోసం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రణాళికలు ఇప్పటికే సిద్ధమైనట్లు అధికారులు సీఎంకు వివరించారు. అయితే నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ వచ్చే నెల నాటికి రూపొందించాలని సీఎం ఆదేశించారు. వీటితో పాటు థీమాటిక్ రిపోర్ట్స్ జూన్ నాటికి, సెక్టోరల్ రోడ్ మ్యాప్ సెప్టెంబర్ నాటికి రూపొందుతాయని అధికారులు సీఎంకి వివరించారు. కీలక పాలసీలైన జీరో పావర్టీ పీ4, పాపులేషన్ మేనేజ్?మెంట్ అంశాలను విజన్‌లో పొందుపర్చాలని సీఎం ఆదేశించారు.

**ఫౌండేషన్ ఏర్పాటు**

నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు నెలకొల్పేందుకు 143 నియోజకవర్గాల్లో ప్రదేశాలు గుర్తించినట్టు అధికారులు తెలిపారు. జీరోపావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రంలో 15,315 బంగారు కుటుంబాలను 1,118 మార్గదర్శులు దత్తత తీసుకున్నట్టు వెల్లడించారు. పీ4 కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి సీఎం చైర్మన్‌గా 25 మందితో కూడిన జనరల్ బాడీని దీనికి అనుబంధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎంపవర్డ్ టీమ్స్‌తో స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ ఏర్పాటు చేస్తున్నామని అధికారులు వివరించారు.

**పాపులేషన్ మేనేజ్?మెంట్ పాలసీ**

జనాభా నిర్వహణ కోసం ప్రత్యేకంగా పాపులేషన్ మేనేజ్?మెంట్ పాలసీ తీసుకురావాలని సీఎం ఆదేశించారు. జనాభా సమతుల్యత అనే లక్ష్యంతో ఈ విధానాన్ని అమలు చేయాల్సి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలను ప్రోత్సహించేందుకు ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని దీనికి అనుగుణంగానే మహిళా ఉద్యోగులకు ఇద్దరు పిల్లల వరకు ఇచ్చే ప్రసూతి సెలవుల పరిమితిని ఎత్తివేసినట్టు సీఎం వివరించారు.ఇద్దరి కన్నా ఎక్కువ మంది పిల్లలున్నా స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా మినహాయింపు కూడా ఇచ్చామని తెలిపారు. జనాభా పెరుగుదలకు ఉన్న అవకాశాలు, అడ్డంకులపై ప్రత్యేకంగా సర్వే నిర్వహించి వాటి ఆధారంగా పాలసీ రూపొందించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.%---

# కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు..



**టీ మీడియా,మే 7,పెద్దపల్లి బ్యూరో:**
పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన జిల్లాల్లోని మండల,పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో బుధవారం సమావేశం నిర్వహించారు.రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, సంగీతం శ్రీనివాస్ పరిశీలకులుగా హాజరయ్యారు.జాతీయ, రాష్ట్ర పార్టీ నియమావళి మేరకు గ్రామ,మండల, పట్టణ,బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకంపై పరిశీలకులు వివరించారు.జిల్లాల్లో ప్రశాంతంగా మంత్రి శ్రీధర్ బాబు ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేస్తామని డీసీసీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ తెలిపారు.ఈసందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ...మొదట గ్రామ స్థాయి కమిటీలను ఎన్నిక చేసి మండల స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని,తద్వారా మెజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీకి సమయం కేటాయించి పని చేసేవారిని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మేరకు సజావుగా కమిటీల నియామకం పూర్తి చేస్తామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో బలమైన నాయకులను కమిటీల్లో ఎన్నిక చెస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి సులువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలంకార ప్రాయంగా పదవులను అంటిపెట్టుకునేవారికి అవకాశాలు రావని, కష్టపడితేనే కార్యకర్తల అభిమానం చూరగొని పదవులు దక్కించుకుంటారని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సంస్తాగత ఎన్నికలు రాష్ట్రానికి ఆదర్శంగా నిర్వహిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాష్ రావు,రామిడి తిరుపతి రెడ్డి,గందు సంజీవ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, దాన్నాయక్ దామోదర్ రావు,ఆరె సంతోష్,పట్టణ మండల పార్టీ అధ్యక్షులు,భూషణవేనా సురేష్ గౌడ్,కదర్ల శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చీలిక సతీష్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,గజావేనా సదయ్య,బొజ్జ శ్రీనివాస్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ, మరియు కార్యదర్శులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ సద్వినియోగంచేసు కోవాలి

## ౦ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, మే 7, వనపర్తి బ్యూరో :** వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ బుధవారంసందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారులకు ఉచిత కిట్ లను పంపిణీ చేశారు. హాకీ స్టిక్స్, వాలి బాల్, చెస్, కిక్ బాక్సింగ్ వంటి క్రీడా కిట్లు పంపిణీ చేశారు. మే ఒకటి నుంచి జూన్ 6 వరకు నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని వనపర్తి, ఆత్మకూరు, పెబ్బేరు, ఇతర మండలాల్లో నిర్వహించే శిక్షణ శిబిరాలకు 14 సంవత్సరాల లోపు వయస్సు ఉండి ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. శిబిరాలకు రానున్న విద్యార్థులకు ఇంకా అవకాశాలు ఉన్నాయని, తమకు ఇష్టమైన క్రీడను ఎంచుకొని సుశిక్షితులైన శిక్షకుల ద్వారా ఉచిత శిక్షణ పొందవచ్చన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక వికాసం, మనోధైర్యం, దేహదారుఢ్యం పెంచుకోవచ్చని తెలియజేశారు. శిక్షణ శిబిరంలో చేరడానికి యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, 94404 89057 లేదా 9885851813 నెంబరు కు ఫోన్ చేయవచ్చు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, క్రీడాకారులు ఉన్నారు.

# అగ్గి పిడుగు అల్లూరి

## -మహనీయుల స్ఫూర్తి వేదిక చైర్మన్ రాజారాంప్రకాష్

**టీ మీడియా, మే 7, వనపర్తి బ్యూరో :** వీరబ్రహ్మం 332 ఆరాధన ఉత్సవం , అగ్గిపిడుగు అల్లూరి 101 వ వర్ధంతి బుధవారం రోజున వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో మాహనియుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 332వ, ఆరాధన ఉత్సవాలు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతినీ ఘనంగా నిర్వహించారు .ప్రజావాగ్గేయకారుడు రాజా రాంప్రకాష్ మాట్లాడుతూవీరబ్రహ్మేంద్రస్వామి దివ్య ఆత్మ స్వరూప జ్ఞాన స్వరూపుడు త్రికాలజ్ఞాని దివ్యకాల జ్ఞాన ప్రబోధకుడు సాక్షాత్కరించిన మహా దైవం మహా మహితుడు త్రిమూర్తి స్వరూపుడైన శ్రీ శ్రీ విరాట్ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు దేశ, జాతి, మత ,వర్ణము మూడులకుబుద్ధి చెప్పాడు. మానవజాతి అంత సమానమని చెప్పి తను ఆచరించి చూపించిన దివ్య శక్తి పారాయణుడు వీరబ్రహ్మం, మాహా ప్రబోధకులు. నిష్టగరుష్టుడై సత్య ధర్మ జ్ఞాన పరిపాలన విధానంతో రాబోవు కాలంలో శ్రీ వీరబోగ వసంతరాయలుగా జన్మిస్తానని చాటిచెప్పిన గొప్ప వ్యక్తి కాలజ్ఞాని శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి.మన్యం వీరుడు అల్లూరి భారతమాత దాస్య శృంఖలాలను తెంచడానికి తిరుగుబాటే శరణ్యమని బ్రిటిష్ పై తిరుగుబాటు చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన చిచ్చరపిడుగు పోరాట యోధుడు విప్లవవీరుడు అల్లూరి,సీతారామరాజు, మన్యంవీరుడు విప్లవ వీర కిశోరం మహా పోరాటయోధుడు అన్నారు.ఈ కార్యక్రమంలోకవి పండితుడు బూరోజు గిరిరాజచారి పాల్గొని కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి గురించి, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు గురించి మాట్లాడారు. తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్. మండ్ల దేవన్న నాయుడు, వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు ,టిఆర్ఎస్ నాయకులు జానంపేట శ్రీనివాసులు , న్యాయవాది ఉత్తరయ్య, మాజీ కౌన్సిలర్ కుంచె రవి, యుటిఎఫ్ నాయకుడు వెంకటేష్, డి టి యు నాయకులు బండారు శ్రీనివాసులు, సులిగిరి వెంకటస్వామి , కురుమూర్తి,డిటిఎఫ్ నాయకుడు నరసింహ,పి ఆర్ టి యు నాయకుడు రంగన్న,విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకుడు రమేష్ కళాకారులు రంగస్వామి ,నరసింహ, సురేష్మోదలగురు పాల్గొన్నారు.



## ఉగ్రవాదాన్ని పెకిలించి వేయాలి

### -ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**టీ మీడియా, మే 7, మేడ్చల్:**పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై బిఆర్ఎస్పార్టీవిప్, ఎమ్మెల్యే స్పందిస్తూప్రకటనలో పేర్కొన్నారు. మానవాళికి నష్టం కలిగించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం లాంటి ఏ చర్య అయినా కూకటివేళ్ళతో పెకిలించి వేయాలి. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పనంగా పెట్టి వీరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందాం భారతీయుడైనందుకు గర్విస్తున్నానుఅన్నారు.



## దళితుల భూముల్లో గోదాముల నిర్మాణం ఆపాలి

**టీ మీడియా, మే 7, వనపర్తి బ్యూరో :**పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో సర్వే నెంబర్ 331లో నూతనంగా నిర్మించే గిడ్డంగుల గోదాం నిర్మాణాన్ని ఆపాలని మోజర్ల గ్రామ దళితులు బుధవారం తాసిల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 2023 సం.లో అక్కడే కేంద్రీయ విశ్వ విద్యాలయం నిర్మించాలని ప్రయత్నించినప్పటికీ అప్పటి కలెక్టర్ యాశ్విన్ భాషాకి దళితుల భూముల్లో నిర్మించొద్దని వినతి పత్రం ద్వారా వివరించినప్పటికీ వారు విరమించారు. కానీ నేడు తతంగంతో ఈ మధ్యకాలంలో అక్కడ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గిడ్డంగుల గోదాంలను నిర్మించాలని మంగళవారం సర్వే చేస్తుండగా దళిత రైతులు అడ్డుకోవడం జరిగింది.ఈ గోదాం నిర్మాణం చేపట్టవద్దనివినతిపత్రం ద్వారా ఎమ్మార్వోకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు, రైతులు పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా, మే 7, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కేంద్రం పాన్ గల్ రోడ్డు 22వ వార్డు గణేష్ నగర్ లో గుంటి లలిత భర్త (గంగారం శ్రీను)గుంటి శ్రీనివాస్ మేస్త్రి మరణించడం జరిగింది. పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన 22 వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను . ఇట్టి కార్యక్రమంలో వాజీద్ అలీఖాన్, మురళి,రాజు, రమేష్, వెంకటేష్,తదితరులు ఉన్నారు.






## పాక్ సోషల్ మీడియా ఫేక్? న్యూస్

### -నకిలీవనీ తేల్చిన భారత్

**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో :** తమ దేశంలోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ మెరుపు దాడుల నేపథ్యంలో పాకిస్థాన్ ఫేక్ న్యూస్ ప్రసారానికి తెరలేపింది. భారత్?కు చెందిన 2 మిగ్, ఒక రాఫేల్? జెట్?ను పాకిస్థాన్ కూల్చేశామని పాత వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తోంది. ఈ క్రమంలో భారత్ 'ఫ్యాక్ట్ చెక్'తో తిప్పికొట్టింది.పాక్?లోని ఉగ్రవాద స్థావరాలు టార్గెట్?గా భారత్ వైమానిక దాడి జరిపిన తర్వాత పాకిస్థాన్ సోషల్ మీడియాలో అబద్ధాలను వ్యాప్తి చేయడం ప్రారంభించింది. భారత్?కు చెందిన రెండు విమానాలను పాకిస్థాన్ కూల్చేసిందని, అలాగే ఇండియా సైనిక స్థావరాలను నాశనం చేసిందని దాయాది దేశం అనుకూల యూజర్స్ పోస్టులు చేశారు. ఈ క్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) చేసిన ఫ్యాక్ట్ చెక్?లో ఇవన్నీ ఫేక్ వార్తలు, వీడియోలు అని తేలాయి.
వ్యాప్తి చేస్తున్న ఫేక్ న్యూస్, వీడియోలు
భారత్?కు చెందిన రఫెల్ జెట్?ను పాకిస్థాన్ కూల్చేసిందని సోషల్ మీడియాలో ఓ వీడియోను పాక్ ప్రసారం చేస్తోంది. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్?గా మారింది. దీంతో అప్రమత్తమైన భారత్ ఫ్యాక్ట్ చెక్ చేసింది. ఇది 2024 డిసెంబర్ 3న రాజస్థాన్ లో భారత వైమానిక దళానికి చెందిన మిగ్-29 యుద్ధ విమానం కూలిపోయినప్పటి వీడియో. కొన్ని నెలల క్రితం నాటి వీడియోను పాకిస్థాన్ వైరల్ చేస్తున్నట్లు తేలింది. పాకిస్థాన్ మీడియా మాత్రం పాత విమాన ప్రమాద వీడియోను షేర్ చేసి, దానిని రఫెల్ అని ప్రసారం చేస్తోంది.

**మిగ్ విమానం కూల్చివేత?**

పంజాబ్‌లోని భఠిండా, జమ్ముకశ్మీర్‌లోని అఖ్నూర్‌ల భారత్‌కు చెందిన రెండు మిగ్ విమానాలను పాక్ కూల్చివేసిందని చెబుతూ సోషల్ మీడియాలో మరో వీడియో వైరల్ అయ్యింది. ఈ వీడియో 2021 మే21 నాటిదని ఫ్యాక్ట్ చెక్‌లో తేలింది. నాలుగేళ్ల క్రితం పంజాబ్‌లోని మోగా జిల్లాలో మిగ్-21 యుద్ధ విమానం కూలిపోయి ఒక పైలట్ మరణించారు. అదే పాత వీడియో ఇప్పుడు వైమానిక దాడి తర్వాత పాక్ ప్రసారం చెస్తోంది. ఇది నకిలేదనని తేలింది.

**ప్రధాన కార్యాలయం ధ్వంసం?**

దాయాది దేశంపై ఇండియా వైమానిక దాడి జరిపిన కొన్ని గంటల్లోనే, పాకిస్థాన్ మీడియా భారత బ్రిగేడ్ ప్రధాన కార్యాలయాన్ని నాశనం చేసినట్లు ప్రకటించడం ప్రారంభించింది. ఈ వీడియోను పాకిస్థాన్ అనుకూల యూజర్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇది కూడా ఫేక్ నని ఫ్యాక్ట్ చెక్ లో తేలింది.

# దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టవద్దు

## -పవన్ కల్యాణ్ వార్నింగ్



**టి మీడియా, మే7,-అమరావతి** :పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా చేయడం భారతదేశంలో ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమని కొనియాడారు. పహల్గాం దాడి సమయంలో హిందువులా? కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారని పవన్ కల్యాణ్ తెలిపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉందని.. ఆ ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని పేర్కొన్నారు.ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయని పవన్ కల్యాణ్ అన్నారు. పాకిస్థాన్ ప్రజలకు, మిలటరీకి ఎలాంటి నష్టం వాటిల్లకుండా కేవలం ఉగ్రవాదుల మీద, ఉగ్రవాదుల స్థావరాల మీద ఇండియన్ ఆర్మీ దాడి చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ సమయంలో ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలని.. అండగా నిలవాలని అన్నారు. చివరి ఉగ్రవాదిని అంతం చేసే వరకు ఆయన పోరాటం ఆగదని స్పష్టం చేశారు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు. కుక్కలు అరిచినట్లు సోషల్‌మీడియాలో ఎవరూ అరవద్దని.. దేశానికి వ్యతిరేకంగా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టవద్దని అన్నారు. ముఖ్యంగా సెలబ్రెటీలు, ఇన్‌ఫ్ల్యూయెన్సర్లు సోషల్‌మీడియాలో ఏది పడితే అది పెట్టవద్దని హితవు పలికారు. ఎవరైనా దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# వాసవి మాత జయంతి వేడుకలు

**టీ మీడియా మే 7,ఎండపల్లి,** ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాసవి మాత జయంతిని పురస్కరించుకొని మండలంలోని రాజారాంపల్లి, రాజరాజేశ్వరి కిరాణా షాపు వద్ద వాసవి మాత చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు మినరల్ వాటర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఉమ్మడి వెలగటూర్ మండల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాయించు సదాశివ్ గుప్త గంప సంతోష్,వి లక్ష్మణ్,ఎం శ్రీనివాస్,ఆర్ సతీష్, సాగర్,రమేష్,క్రాంతి, శేఖర్,రమేష్,సంతోష్, శివ,రమేష్,రవీందర్ గుప్తా రాయొచ్చు,సతీష్, లడ్డు రవి,కిరణ్,మనీ, అంజన్న తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి లో అవినీతి పై ఉక్కు పాదం

**టీ మీడియా,మే 7,గోదావరిఖని** :సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కు పాదం,అవినీతి,అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి.ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదుమోసగాళ్ల సమాచారాన్నిసింగరేణివిజిలెన్స్, ఏసీబీకిఅందించండి.సమాచారం ఇచ్చినవారికిపూర్తిరక్షణ, వారివివరాలుగోప్యంగా ఉంచుతాంసమాచారం తెలియజేస్తేవారిని కూడాఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణియాజమాన్యం బుధవారం ఒకప్రకటనలో హెచ్చరించింది. మెడికల్బోరు ప్రక్రియలో అన్ఫిట్చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైనవారిని వైద్యపరీక్షల్లో ఫిట్చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్,ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగిని మంగళవారం (06.05.2025) అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది.అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థఉపేక్షించబోదని,కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది.అవినీతి చర్యలకు పాల్పడే వారిని,వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించిందిఅక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే,ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది.గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపైవిచారణజరిపిడిస్మిస్చేసినవిషయాన్నిగుర్తుచేసింది.చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది.సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది.కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడి vig@scclmines.com కు సమాచారం ఇవ్వాలని సూచించింది.



# స్పందించిన పాకిస్తాన్ రక్షణ మంత్రి

**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో** :పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ క్షిపణి దాడులు చేసింది. ఈ దాడికి పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్, ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రతిస్పందించారు. ఆయన ఏమన్నారంటే..?, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరానలు లక్ష్యంగా చేసుకొని.. భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి క్షిపణి దాడులు చేసింది. ఈ దాడి తర్వాత పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ముహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ.. ఇండియా ఒక అడుగు వెనక్కి వెస్తే.. మేం కూడా ఈ ఉద్రిక్తతను తగ్గిస్తామంటూ పేర్కొన్నారు. గత పక్షం రోజులుగా మేం ఇండియాపై ఎటువంటి ప్రతికూల చర్య తీసుకోబోమని చెబుతున్నాం. కానీ ఇండియా దాడి చేస్తే, మేం ప్రతిస్పందిస్తాం. భారతదేశం వెనక్కి తగ్గితే, మేం కచ్చితంగా ఈ ఉద్రిక్తతను తగ్గిస్తాం. కానీ, మేం దాడికి గురైతే, మనల్ని మనం రక్షించుకోవాలి" అని ఆసిఫ్ అన్నారు.అంతకుముందు పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ మాట్లాడుతూ.. "ఇండియా విధించిన ఈ యుద్ధ చర్యకు బలవంతంగా స్పందించే హక్కు పాకిస్తాన్‌కు ఉంది. బలమైన ప్రతిస్పందన ఇస్తాం" "మొత్తం దేశం పాకిస్తాన్ సాయుధ దళాలకు అండగా నిలుస్తుంది. మొత్తం పాకిస్తాన్ దేశ నైతికత, స్ఫూర్తి ఉన్నతంగా ఉన్నాయి. పాకిస్తాన్ దేశానికి, పాకిస్తాన్ సాయుధ దళాలకు శత్రువును ఎలా ఎదుర్కోవాలో తెలుసు. శత్రువు వారి దుర్మార్గపు లక్ష్యాలలో విజయం సాధించడానికి మేం ఎప్పటికీ అనుమతించం" అని షరీఫ్ జోడించారు.

# మంత్రులు, అధికారుల విదేశీ పర్యటనలు రద్దు

## - అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోండి

## -ఆపరేషన్? సిందూర్? సమీక్షా లో సీఎం రేవంత్ రెడ్డి



**టి మీడియా, మే7,హైదరాబాద్ బ్యూరో:** అత్యవసర సర్వీస్?లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. దేశ సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆపరేషన్ సిందూర్ సమీక్షా సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో మాట్లాడారు. ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావులేదని స్పష్టంగా చెప్పారు. ఉద్యోగులు అంతా అందుబాటులో ఉండాలని, మంత్రులు, అధికారులు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబర్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి వచ్చి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

### రక్త నిల్వలు దగ్గర ఉంచుకోండి

శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు ఇచ్చారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు సిద్ధం చేసుకోవాలన్నారు. అత్యవసర మెడిసిన్? సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో బెడ్?ల అందుబాటుపైనా ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు. రెడ్ క్రాస్‌తో సమన్వయం చేసుకోవాలని, ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని వెల్లడించారు.

### ఫేక్ వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

సైబర్? సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని, ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని వివరించారు.విదేశీ రాయబార కార్యాలయాల వద్ద భద్రత : హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఐటీ సంస్థల దగ్గర భద్రతను పెంచాలని, హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. భారత సైన్యానికి సంఘీభావంగా రేపు సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్ వరకు జరిగే ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, అధికారులు పాల్గొననున్నారు.

# దేశవ్యాప్తంగా హై అలర్ట్

## - సీఎంలతో అమిత్ షా ఎమర్జెన్సీ మీటింగ్

**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో** : పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత సైన్యం విరుచుకుపడిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా బలగాలు, పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు జాగ్రత్తగా దేశంలోని పలు ముఖ్య నగరాల్లో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. పంజాబ్, రాజస్థాన్‌లో హై అలర్ట్ ప్రకటించారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. పోలీసులు, రక్షణ శాఖ వర్గాలతో సమన్వయం చేసుకొని ముందుకుసాగాలని ప్రజలకు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని యూపీ డీజీపీ సూచించారు.



### సురక్షిత ప్రాంతాలకు తరలింపు

మరోవైపు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రకటించారు. సరిహద్దు గ్రామాల ప్రజలను ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతాలకు, బంకర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జమ్మూలోని భారత సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. సీఎం ఒమర్ అబ్దుల్లాతో కశ్మీర్‌లో పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలకు అన్ని భద్రతా చర్యలు కల్పించాలని సైన్యానికి ఆదేశాలు జారీ చేశారు.

### ఎమర్జెన్సీ మీటింగ్

అటు 'ఆపరేషన్ సిందూర్ ' నేపథ్యంలో పాక్, నేపాల్ సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, డీజీపీలు, ప్రధాన కార్యదర్శులతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అత్యవసరంగా సమావేశమయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన భేటీలో జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్ సిక్కిం, పశ్చిమ బెంగాల్ సీఎంలు పాల్గొన్నారు. లద్దాఖ్, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.ఈ సమావేశంలో 'ఆపరేషన్ సిందూర్', అనంతర పరిణామాలపై చర్చించనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. దేశంలో అంతర్గత భద్రతను సమీక్షించిన అమిత్ షా ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిరంతర నిఘా అవసరమని పేర్కొన్నారు.

# రూ.7 లక్షలు ,రూ.35 లక్షలు చేస్తాం

**అయిదుగురు నిందితుల అరెస్ట్**

**-%టి మీడియా, మే7,జగిత్యాల :** బ్లాక్ కలర్‌లో ఉండే రూ.500 నోటు సైజు కాగితాలు రసాయనంలో ముంచితే అసలు కరెన్సీలా(నిజమైన) మారుతుందని నమ్మ బలికి ఓ వ్యక్తికి ఓ ముఠా రూ.7లక్షలు టోకరా పెట్టింది. వారిని జగిత్యాల పోలీసులు పట్టుకుని మంగళవారం అరెస్ట్ చేసి ఐదుగురు నిందితులను రిమాండ్‌కు తరలించారు.డీఎస్పీ రఘుచందర్ వెల్లడించిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం చెగ్యాంకు చెందిన రామిల్ల విజయ్‌సాగర్‌ను తన మిత్రుడు బీర్‌పూర్ మండలం తుంగూరుకు చెందిన కంది నరేష్ నల్ల రంగులో ఉండే కాగితాలను రసాయనంలో ముంచితే రూ.500 నోట్లుగా మారతాయని నమ్మబలికాడు. ఈ కుట్రలో భాగంగా నరేష్?తో పాటు పాలాజి శ్రీనివాస్, కడెం మండలం నర్సింగాపూర్‌కు చెందిన అల్తాపు రాజు, నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం చెన్నూర్‌కు చెందిన ఎంబడి మల్లేశ్, బుట్టాపూర్‌కు చెందిన మగ్గిడి కిషన్‌లు ఉన్నారు.



### నల్ల కరెన్సీని రసాయనంలో

ఫిబ్రవరి 17న మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందన్‌పల్లిలో కిషన్ తన వద్ద ఉన్న నలుపు రంగు నోట్లను శాంపిల్?గా అసలైన నోట్లుగా మార్చి చూపించారు. వీటిని రూ.లక్షకు రూ.5 లక్షలు, రూ.7 లక్షలు ఇస్తే రూ.35 లక్షలు వస్తాయని విజయ్‌సాగర్‌కు చెప్పారు. విజయ్‌సాగర్ మార్చి 4న చెగ్యాంలో రూ.7 లక్షలను ఎంబడి మల్లేశ్‌కు అప్పజెప్పారు. బదులుగా ఇవ్వాల్సిన నల్ల కరెన్సీని కోటిలింగాల వద్ద ఇస్తామని చెప్పి, అక్కడ బాధితుడికి నకిలీ కరెన్సీ నోట్ల కట్టలను చూపించారు.

### నగదును తీసుకుని కారులో

అదే సమయంలో కడెం మండలం కల్లెడకు చెందిన ఎంబడి రాజశేఖర్, జన్నారం మండలానికి చెందిన కార్తీక్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి పోలీసులమని బెదిరించారు. ఈ క్రమంలో వారంతా కారు, ద్విచక్ర వాహనాలపై విజయసాగర్ వద్ద ఉన్న నగదును తీసుకుని ఉడాయించారు. బాధితుడు ఫోన్ చేసి డబ్బులు అడిగితే మర్డర్? చేస్తామని బెదిరించారు.

### హరిత హోటల్ వద్ద

ఈ ఘటనపై మే 2న విజయ్‌సాగర్ జగిత్యాల పోలీసులకు ఫిర్యాదు చేయగా మంగళవారం(మే 6) స్తంభంపల్లి శివారులోని హరిత హోటల్ వద్ద నిందితులు శ్రీనివాస్, రాజు, మల్లేశ్, రాజశేఖర్, నరేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. కిషన్, నవీన్, కార్తిక్ పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. రూ.2.04 లక్షల నగదు, కారు, బైక్, 5 సెల్‌ఫోన్లు, బ్లాక్ కరెన్సీని స్వాధీనం చేసుకొన్నారు. సీఐ రాంనర్సింహా రెడ్డి, ఎస్సైలు, కానిస్టేబుళ్లు త్వరితగతిని కేసును పూర్తి చేయడంతో పోలీసు ఉన్నతాధికారులు వారిని అభినందించారు.



# స్కోర్ లేకున్నా, బాకీ ఉన్నా

## రాజీవ్ యువ వికాసం రాదు

**టి మీడియా, మే7,హైదరాబాద్ బ్యూరో:** : రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తుదారుల సిబిల్? స్కోరును అధికారులు పరిశీలించనున్నారు. సిబిల్ బాగుంటేనే అర్హత లభించనుంది. రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లించని వారికి తిరిగి అప్పు ఇచ్చేందుకు సిబిల్ సంస్థ అనుమతి ఇవ్వదంటూ బ్యాంకు అధికారులు కలెక్టర్లకు వివరించారు. వీరి అభ్యర్థన మేరకు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ దరఖాస్తుదారుల వివరాలను పునః పరిశీలించనుంది. రూ.50 వేల లోపు, రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణం కావాలంటూ దరఖాస్తు చేసుకున్న వారికి సిబిల్? స్కోర్ అవసరం లేదని రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్లు సి.నారాయణ రెడ్డి, గౌతమ్?లు బ్యాంకు అధికారులకు చెప్పారు. అన్ని అర్హతలున్న వారికి వెంటనే పథకం కింద రుణాలు మంజూరు చేయాలని వివిధ బ్యాంకు అధికారులకు సూచించారు.

**వారందరికీ రుణాలు రావు**

రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా బ్యాంకుల్లో రాయితీ రుణాలు ఇప్పించాలంటూ రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచి 1.45 లక్షల మంది యువత దరఖాస్తు చేసుకున్నారు. గత నెల 20 నుంచి డీఆర్?డీఏ అధికారులు దరఖాస్తులను పరిశీలించగా రూ.50 వేలు, రూ.50 వేల నుంచి రూ.లక్ష, రూ.లక్ష నుంచి రూ.2 లక్షలు, రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు, రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలు కావాలంటూ దరఖాస్తులు చేసుకున్న వారిని విభజించారు. తర్వాత రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకూ లోన్? కావాలని అభ్యర్థించిన వారి వివరాలను విడగొట్టారు. సిబిల్ స్కోరు తక్కువగా ఉంటే రుణాలు రావని బ్యాంకు అధికారులు తెలిపారు. రుణ చెల్లింపులు మిగిలున్నా, రాజీవ్ యువ వికాసం రుణాలు ఇచ్చేందుకు వీలుండదని బ్యాంకర్లు స్పష్టం చేశారు.



# సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు

## -10 మంది పౌరులు మృతి..

**టి మీడియా, మే7,ఢిల్లీ బ్యూరో** :-పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం మొదలైంది.. పాకిస్తాన్, పీవోకేలో మిస్సైళ్లతో విరుచుకుపడింది భారత ఆర్మీ.. ఒకేసారి తొమ్మిది టార్గెట్స్‌పై బాంబుల వర్షం కురిపించింది.. పాకిస్తాన్‌లో 4.. పీవోకేలో 5 చోట్ల ఎటాక్స్ చేసింది.. ఆపరేషన్ సింధూర్ పేరుతో అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత మెరుపు దాడులు చేసింది.. పాకిస్తాన్‌తోపాటు పీవోకేలో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ఇండియన్ ఆర్మీ నేలమట్టం చేసింది. 8 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల రేంజ్‌లో మిస్సైళ్ల వర్షం కురిపించింది.. భారత్ దాడుల్లో 70 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.. ఉగ్ర స్థావరాల్లో దాదాపు 100 మంది వరకు మరణించినట్లు సమాచారం.. అయితే, ఆపరేషన్ సింధూర్‌లో కీలక ఉగ్రనేతల హతమయ్యారు. మురిడ్కేలోని మర్కజ్ తయ్యబాపై దాడుల్లో.. లష్కరే తోయిబా నేత హాఫీజ్ అబ్దుల్ మాలిక్ హతమయ్యాడు.. అతనితోపాటు మరో ఉగ్ర నేత ముదాసిర్ ను కూడా మట్టుబెట్టారు. వారితోపాటు మరికొందరు కూడా మరణించినట్లు తెలుస్తోంది..

**10 మంది పౌరులు మృతి..**

ఆపరేషన్ సిందూర్ దాడుల అనంతరం భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి.. భారత్ చెక్‌పోస్టులు లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. పాక్ సైన్యం కాల్పుల్లో 10 మంది పౌరులు మృతి చెందారు. భారత్ ఆర్మీని ఎదురుకోలేక సామన్య ప్రజలపై పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. కశ్మీర్ సహా ఎల్‌వోసీ వెంబడి పాక్ రేంజర్ల కాల్పులు కొనసాగుతున్నాయి.. యూరీ, కుప్వారా, రాజౌరి-పూంచ్ సెక్టార్లలో కాల్పులు జరిగాయి. పాక్ సైన్యం కాల్పులను భారత బలగాలు తిప్పికొడుతున్నాలీ.. భారత సైన్యం కాల్పుల్లో పలువురు పాక్ సైనికులు మృతి చెందినట్లు తెలుస్తోంది. కాల్పుల్లో పలువురు సైనికులకు కూడా గాయాలయ్యాయని పేర్కొంటున్నారు.

# గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, మే 7, వనపర్తి బ్యూరో:** ఈ.వి.యం గోదాము పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా బుధవారం ఆర్డీవో కార్యాలయ సముదాయంలో ఉన్న ఈ.వి.యం గోదాము భద్రతను పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసుకు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాముకు నిరంతరం పోలీస్ భద్రత, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ కిషన్ నాయక్, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.


